కథ

# లేత మనసులు

వరలక్ష్మి కళ్ళు ఒత్తుకుంటూ పదే పదే అల్లుడిని ప్రాధేయపడుతోంది. రాజేష్ మళ్ళీ మళ్ళీ అదే సమాధానమిస్తున్నాడు. ఆ గదిలో ఉన్న మరో ఇద్దరు ఏం మాట్లాడాలో, ఎవర్ని సమర్థించాలో పాలుపోనట్టు నిశ్శబ్దంగా ప్రేక్షకుల్లా కూర్చుండిపోయారు.

''నీ సుఖాన్ని మేమెందుకు కాదంటాం నాయనా. నీకు నచ్చిన అమ్మాయి దొరికింది. పెళ్ళి చేసుకుంటున్నావు. బావుంది. కానీ మా అమ్మాయి పిల్లల్ని మా కిచ్చెయి.. మాకున్న దాంట్లో ఏదో బాగానే పెంచుతాం. కాదనకు'' రాజేష్ నిస్సహాయంగా చూశాడు సూర్యనారాయణగారి వైపు. రాజేష్ భార్య లలిత ఏడాది క్రితం పచ్చకామెర్లు వచ్చి చనిపోయింది. అప్పటినుంచీ రాజేష్ తన పిల్లలకి, తల్లీతండ్రీ తానే అయి సాకుతున్నాడు. అప్పుడు కూడా వరలక్ష్మి పిల్లలని తనతో తీసికెళ్ళాలని ఎంతో అనుకుంది. అప్పుడూ రాజేష్ ససేమిరా అన్నాడు. రాజేష్ లలితని ఏనాడూ మర్చిపోలేనంతగా ప్రేమించాడు. మళ్ళీ పెళ్ళిమాట తలపెట్టకూడదనే అనుకున్నాడు. లలితపోయిన కొత్తలో ఎవరైనా ఆ ప్రస్తావన తెస్తే వాళ్ళమీద విరుచుకుపడేవాడు. రాజేష్ తన నిశ్చయం మార్చుకుని ఉండేవాడే కాదు. ఆ వూరిపెద్దలు, హెడ్మాష్టర్ సూర్యనారాయణగారు ఎంతో నచ్చచెప్పి, బలవంతపెట్టి ఉండకపోతే.

చిన్న పల్లెటూరు. అన్ని కుటుంబాల వాళ్ళూ ఒక్క కుటుంబంలోని మనుష్యులలాగే ప్రవర్తిస్తారు. అటు అరుణ, ఇటు రాజేష్ మంచిచెడులు ఆలోచించి వీళ్ళింతగా, అన్నివిధాలా చెప్తున్నప్పుడు రాజేష్ ఆఖరికి పెళ్ళికి అంగీకరించాడు.

అరుణ సూర్యనారాయణగారి స్కూల్లోనే ఒక ప్రైమరీ సెక్షన్ టీచర్‌గా ఆరేళ్ళ క్రితం ఆ వూరికి వచ్చింది. ఓ రకంగా అరుణ అనాథే. అరుణ అన్నయ్య ఎలాగో చెల్లెల్ని టీచర్ ట్రయినింగ్ చేయించి, ఉద్యోగం రాగానే ఇంక తన బాధ్యత తీరిందన్నట్టు చేతులు దులుపుకున్నాడు. అతనిదీ అంతంత మాత్రం ఉద్యోగం. తన సంసారం లాక్కురావడమే అతనికి కష్టంగా ఉంది. అరుణకి తల్లిదండ్రులు చిన్నప్పుడే పోయారు. ఉన్న అన్నయ్య పెళ్ళి చేయగలిగే స్థితిలో లేదు. అతనికా ఉద్దేశ్యమూ లేదు. అరుణ తన జీవితాన్ని తనే నడుపుకోవాలి అన్నట్టు ఏం పట్టించుకోడు. చెల్లెలికి ఉద్యోగం వచ్చాక ఈ ఆరేళ్ళలో ఒక్కసారే చూసి వెళ్ళాడు అతను.

అరుణ అందంగానే ఉంటుంది. అణకువగా నెమ్మదిగా ఉంటుంది. అందరితో ఎంతో మర్యాదగా ప్రవర్తిస్తుంది. ఆడపిల్ల ఒక్కర్తే విడిగా ఉండడం కష్టం అని సూర్యనారాయణగారు తమ ఇంట్లోనే ఓ గది అరుణకిచ్చారు. అరుణ అందులో వండుకుతింటూ స్కూల్‌కెళ్ళి వస్తుంది. సూర్యనారాయణగారి ఫ్యామిలీలో ఇంచుమించు స్వంతమనిషిలా కలిసిపోయింది. ఊళ్ళో చాలామంది అరుణకి ఏదైనా సంబంధం చూసి పెళ్ళి చేయాలనుకున్నారు. కానీ ఎప్పుడూ ఏదీ కలిసి రాలేదు. లలిత పోయాక రాజేష్ మండిపడ్డా అందరూ మెల్లిగా నచ్చచెప్పి ఒప్పించారు. లలితా, అరుణ మంచి ఫ్రెండ్సే. అందుకని రాజేష్‌కి అరుణ కొత్తకాదు. ఆరేళ్ళనుంచీ అదే ఊళ్ళో ఉంటూ అటు స్కూల్లో మంచి టీచర్‌గా, ఇటు ఊళ్ళో అందరిచేతా మంచి అమ్మాయిగా పేరు తెచ్చుకున్న అరుణ 'తన పిల్లల్ని ప్రేమగా చూస్తుంది, ఆ సంస్కారం ఆమెలో ఉంది' అని అన్నివిధాలా ఆలోచించి ఆఖరికి రాజేష్ పెళ్ళికి అంగీకరించాడు. రాజేష్ కొడుకు గిరీష్ రెండో తరగతి చదువుతున్నాడు. వాడికి కాస్త ఊహ వచ్చింది. కానీ మూడేళ్ళు నిండని పాపాయితో రాజేష్‌కి ఇంటా బయటా సమన్వయించుకు రావడం కాస్త కష్టంగానే ఉంది.

''మీ అమ్మాయి పిల్లలు ఏమైపోతారో అన్న భయం మీకుండడం సబబేనమ్మా. కానీ అరుణ మా ఇంట్లో ఆరేళ్ళనించీ ఉంటోంది. అరుణ స్వభావం నాకు బాగా తెలుసు. పాపం ఆ అమ్మాయి ఓ రకంగా అనాథలాంటిదే. లలిత, అరుణ మంచి స్నేహితులు. అరుణకి గిరీష్ అన్నా, పాపాయి అన్నా ఎంతో ముద్దు. వాళ్ళని ఎంతో ముద్దుగా, ప్రేమగా చూసుకుంటుంది. అన్ని రకాలుగా ఆలోచించే ఎంతో కష్టపడి రాజేష్‌ని ఒప్పించాం'' సూర్యనారాయణగారు వరలక్ష్మికి నచ్చజెప్తున్నట్టుగా అన్నారు.

''నా కోసం కాదు నేను పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నది. పిల్లల కోసమే. ముఖ్యంగా పాపాయి మరీ చిన్నది. నేను పెళ్ళి చేసుకోవడమే మానేస్తాను కానీ పిల్లల్ని మాత్రం మీతో పంపించలేను. నాలో మిగిలిన ప్రాణం, నాకున్న బంధం వాళ్ళే'' రాజేష్ స్థిరంగా అన్నాడు.

''నిన్ను పెళ్ళి చేసుకోవద్దని మేమెందుకంటాం నాయనా..పిల్లలకి సవతితల్లి పోరు ఉండకూడదని మాతో పంపమంటున్నాము'' వరలక్ష్మి మళ్ళీ పాతపాటే మొదలుపెట్టింది.

''అమ్మా అరుణ మీ మనవల్ని ఎంతో ముద్దుగా, చక్కగా పెంచుతుంది. ఆ అమ్మాయి ఎంతో సంతోషంగా ఈబాధ్యత తీసుకోవడానికి సిద్ధపడింది. మీరిలా ఆలోచించడమే తప్పు. సవతి తల్లి అన్నవాళ్ళందరూ సినిమాల్లో, కథల్లో చూపించినట్టు రాక్షసుల్లా ఉండరు. మేము అన్ని విధాలా ఆలోచించే ఎంతో కష్టపడి రాజేష్‌ని ఒప్పించాం. ఇప్పుడు మీరిలా..''

''పోనీ మీరు మాతోటే ఉండిపోండి. పిల్లలు మీ కళ్ళముందు ఉంటారు. మీకు తృప్తిగా ఉంటుంది'' సూర్యనారాయణగారి మాటల్ని తుంచుతూ రాజేష్ అన్నాడు.

''ఆ మాట ఇదివరకే నువ్వు చాలాసార్లు అన్నావు రాజేష్. కానీ అక్కడికి మిగిలిన పిల్లలు వస్తూ, పోతూ ఉంటారు. అదీగాక అల్లుడింట్లో ఉండగలమా?'' రామారావుగారు రాజేష్ ఆహ్వానాన్ని తిరస్కరించారు మృదువుగా.

''అల్లుడు అన్నివిధాలా ఆలోచించే నిర్ణయం తీసుకున్నాడు. అదీగాక లలిత అరుణ గురించి మనదగ్గర ఎన్నిసార్లు చెప్పలేదు. ముత్యంలాంటి పిల్ల. ఏదైనా సంబంధం ఉంటే చూడండి అని'' రామారావు వరలక్ష్మిని చాటుకి తీసుకెళ్ళి నచ్చచెప్పారు.

''వెళ్ళొస్తాం అల్లుడుగారూ..పిల్లల గురించే నా దిగులంతా. పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోండి'' వరలక్ష్మి, రామారావు వెళ్ళడానికి సిద్ధమయ్యారు.

''అదేంటండీ..ఈ ఆదివారమే పెళ్ళి. సమంగా నాలుగు రోజులుంది. ఈ నాలుగు రోజులు ఉండి వాళ్ళని ఆశీర్వదించి వెళ్ళండి'' సూర్యనారాయణగారు వాళ్ళని వెళ్ళకుండా అడ్డుకున్నారు.

★ ★ ★

''అమ్మమ్మా, అరుణా టీచర్‌ని నేను అమ్మా

అని పిలవాలిటగా, ఆం అనకూడదా'' గిరీష్ స్నాన చేయిస్తున్న వరలక్ష్మిని అ గాడు.

''ఊ..అవేమ్మ..సవ అమ్మ...ఎలా చూస్తుంద ఈ పసిపిల్లల్ని.''

వరలక్ష్మి స్వగతంలా పై అంది.

''ఏంటమ్మగారు..పిల్ల దగ్గర అట్టా మాట్లాడతారు. అరుణమ బంగారం. ఈ వూరి ఆడబిడ్డ. పిల్లలకి ఏలోటూ రానీ యరు. పసిబిడ్డ మనసులో ఇసం ఏయికండి'' అక్కడే అంట్లుతోముత న్న పనిమనిషి గాగి మందలించింది వరలక్ష్మిని

'ఓసి దీని దుంప తెగ.. గాకే నీతులు చెప్తోందే. ఆ అరుణ అందర్నీ ఎం కలా ఆకట్టుకుందో. ఎవరూ పెదవి మెదపనీయ టం లేదు.'

వరలక్ష్మి లోలోపలే గి జుకుంది. ఏ జన్మలో రుణముందో లలిత ఈ అరుణకి తన స్థానం ఖాళీ చేసి వెళ్ళిపోయింది మధ్యంతరంగా. లలిత ఇంట్లో ఇదివరలో అరు ని చూసినప్పుడు వర లక్ష్మి కూడా అనుకుంది. మంచిపిల్ల, మర్యాదస్తు రాలు అవి. లలిత పోయి ప్పుడుకూడా స్కూల్ లేవి టైములో వచ్చి సహా యం చేసింది. అయినా లలిత స్థానంలోకి అరుణ వస్తుంది అనుకుంటేనే వరలక్ష్మికి కడుపులో దే తున్నట్టుగా అయిపో తోంది.


''అమ్మమ్మా..అరు గా టీచర్ సవ తల్లా..సవతి అమ్మ అన్న పెట్టదా? నా ఫ్రెండ్ రాము అంటున్నాడు'' రీష్ అన్నం తింటూ అడుగుతుంటే వరలక్ష్మికి మళ్ళీ దుఃఖం పొంగుకొచ్చింది.

''ఏమో..ఏం పెడ్తు దో మహా తల్లి. పెట్టకపోతే నువ్వే తీస కు తినెయ్యి. పాపాయిని ఆడించు. ద న్ని జాగ్ర త్తగా చూసుకో''

''వరలక్ష్మి..చిన్నపి ల్లా డితో మాట్లాడే మాట నా అవి..'' రామారావు వరలక్ష్మిని మందలించాడు.

''అమ్మమ్మా..ఇంక అమ్మ కొట్టి చంపే స్తుందా? బిస్కెట్లు, చాక్లెట్లు కొనివ్వరు టగా..మంచి బట్టలు కూడా కుట్టించరుట'' రమేష్ అంటున్నాడు.

వరలక్ష్మి కాదని ఖండించలేదు. రాజేష్ ఇంట్లో లేనప్పుడు గిరీష్ కి ఏవేవో చెప్తూనే ఉంది, రామారావు ఎంత వారి స్తున్నా వినకుండా.



ఆ ఆదివారం రాజేష్‌కీ, అరుణకీ గుళ్ళో నిరాడంబరంగా పెళ్ళి జరిగిపోయింది ఊళ్ళో వాళ్ళ ఆధ్వర్యంలో.


★ ★ ★


**ఎమ్.నాగలక్ష్మి**

''అయ్యో..అయ్యో..ఆర్నెల్లు తిర క్కుండానే పండంటి బిడ్డని పొట్టన బెట్టుకునేలా ఉంది అరుణమ్మ తల్లి. పసిబిడ్డ ఏమైపోతాడో. అందుకే నాతో పంపవయ్యా పిల్లల్ని..మీ కొత్తదంపతుల మధ్య వాళ్ళెందుకు అన్నాను..వింటేనా''

వరలక్ష్మి గుమ్మంలోంచే దండకం చదువుతూ లోప లికి వచ్చింది.ముందు గదిలో పాపాయిని ఆడి స్తున్న గాగిని చూసి ''ఏమే మీ అయ్యగారు, అమ్మగారు ఎక్కడ..పిల్లాడికెలా వుంది?'' ప్రశ్నల వర్షం కురిపించింది.

''అయ్యగారు ఆస్పత్రిలోనే ఉన్నారమ్మా.




గిరీష్‌బాబుకి బెంగ జొరం లా ఉంది''

''చంటిపిల్లని వదలి రుణమ్మ తల్లి ఎక్కడి కెళ్ళిందీ..మరే పిల్లలెం పోతే తనకేం..తన పిల్లలా, ఏమన్నానా? స్కూల్‌కెళ్ళిపోయిందా? చక్కగా సింగారించుకు ' రామారావు. వారి స్తున్నా వరలక్ష్మి లొడ లొడ ఏదో ఒకటి అంటూనే ఉంది.

గాగికి చిర్రెత్తు కొచ్చింది. ''ఏంటవమ్మ గారూ..మీలాంటివోళ్ళ ళ్లే గిరీష్ బాబు అట్టా అయ్యాడు. అరుణమ్మ ం చెప్పినా ఇనకుండా మొండికేస్తన్నాడు. సవి ల్లి అన్న బెమలో ఆయమ్మ ఏం చేసినా, ఏ చెప్పినా దూరంగా అయిపోతున్నాడు. బయ టోళ్ళు రకరకా లుగా అంటారంటే బావు ది. మీరే ఇట్టా మాట్టాడొచ్చునా. రాత్రం ా ఆస్పత్రిలో బాబుతో కూర్చుంది. గిరీష్‌బాబు కోసం మూడు రోజుల్ని ంచీ గుళ్ళో


## వెండితెరపై ఉదయభాను

**టీవీ యాంకర్‌గా ఎం తో పేరు తెచ్చుకున్న ఉదయ భాను ఫుల్‌ఫ్లెడ్జ్ హీరోయి గా ఓ సినిమాలో నటిస్తోంది. సినిమా పేరు 'పోలీస్ నెం. '. 'మొదటిసారిగా హీరోయిన్‌గా నటిస్తున్నాను. ప్రతి ఆర్టిస్టు ఓ డ్రీమ్ రోల్ వుంటుంది. నా డ్రీమ్ ఫుల్‌ఫిల్ అవుతోంది ఈ సినిమా ద్వారా. టీవీ రంగంలో ఎలాగూ నెంబర్ వన్‌ని. ఇప్పుడు చిత్ర పరిశ్రమ నన్ను ఏమంటుందో' అంటోంది. చూద్దాం ఉదయభానూ! వెయిట్ అండ్ సీ!** -ప్రియ

పొర్లుడు దండాలు పెడ్తో ది. ఆ యమ్మ ఈ నెల బయట జేరలే. త కడుపు పట్టిం చుకోకుండా బాబు కోస ఉపవాసాలుం టోంది.'' గాగిమాటలకి రలక్ష్మి మొహం చిన్నబోయింది.

''బయటివాళ్ళు ఏదో ంటారు. వాటి కంటే ఇంట్లోవాళ్ళు మా ంల ప్రభావమే పిల్లల మీద ఎక్కువగా ఉం యింది. గిరీష్‌లో ఉన్న భయం పోగొట్టి, వా ళ్ళు వీళ్ళూ చెప్పే మాటలు నమ్మకూడద ని చెప్పడం పోయి...వాడిలో లేనిపోని యాలు పెంచావు. ఇప్పుడు చూడు ఏమ ుంది..''

రావా



రావు వరలక్ష్మిని చీవాట్లేశాడు. ''గిరిబాబుకి గండం గడిచింది. డ్క్టర్‌గారు ఇంక ఫర్వాలే న్నారు. అరుణమ్మగారికి చెప్పమన్నారు అమ్మ గారు'' అప్పుడే వచ్చిన పోలయ్య అందరివంక చూస్తూ చెప్పాడు.

''అరు ణమ్మ మొక్కుల వల్లే బిడ్డ బతికి బట్టక ట్టాడు'' గాగి ఆనం దంగా అంది.

వరలక్ష్మికి కాస్త సిగ్గుగా చిన్నతనంగా అనిపించింది. రామారావు అన్నది రైటే.... తను గిరీష్‌లో భయాలు తుంచి వారిలో అరుణ కూడా అమ్మే అని చెప్పి ఉండాల్సింది.

అరుణ గురించి తెలిసీ తను ఎంత తప్పుగా ఆలోచించింది. గిరీష్‌కోసం మూడురోజులుగా పొర్లు దండాలు పెడ్తోంది. రాత్రంతా నిద్రలేక తెల్లవారి లేస్తూనే స్నానం చేసి గుడికెళ్ళి..ఇంతకన్నా కన్నతల్లి అయినా కూడా ఏం చేయగలదు? ''నా తప్పు తెలిసిందండీ. లేతమనసులో లేనిపోని అనుమానాలు పోగొట్టడానికి బదులు వాటికి జీవం పోశాను. వాడి లేతమనసుని భయాందోళనలకి గురి అయ్యేట్టు ప్రవర్తించాను. నేను వాడి భయాలు ఆనాడే పోగొట్టి ఉంటే ఈ పరిస్థితి వచ్చేదేకాదు. బహుశా లలిత స్థానంలో అరుణ రావటం సహించలేకపోయాను. తప్పు చేసింది నేనే. నేను చేసిన తప్పుని నేనే సరిదిద్దుతాను. ఓ నెల ఉండి గిరీష్‌కి అరుణంటే ఇష్టం కలిగేలా చూద్దాం. అరుణ పట్ల నిరసన పోగొట్టేలా చేద్దాం..''

వరలక్ష్మి రామారావుతో అంటూ, అప్పుడే గుడినుంచి నీరసంగా పూజాపళ్ళెంతో లోపలికి వస్తున్న అరుణని అక్కున చేర్చుకుంది. ✪